a

# మహబూబ్‌నగర్ జిల్లా రాజపత్రము

## ఎక్‌స్ట్రార్డినరి

అధికారము వలన ప్రచురింపబడినది

గజిట్ నెం : 20 / 2015- మహబూబ్‌నగర్ 2015 ఫిబ్రవరి నెల తేది: 25-3-2015

## కల్వకుర్తి నగరపంచాయత కార్యాలయము,
## మహబూబ్‌నగర్ జిల్లా

### ఆస్థి పన్ను రేట్ల శాతము నోటిఫికేషన్

నెం.ఎ1/ 07 /2015. తేది: 07.01.2015.

ఆంధ్రప్రదేశ్ మున్సిపాలిటీల చట్టం 1965 లోని 81, 83 మరియు 85 పరిచ్ఛేదనములను అనుసరించి జారీ చేయబడిన ప్రకటన.

ఇందుమూలముగా **కల్వకుర్తి నగరపంచాయతి** పరిధిలోని యావన్మందికి తెలియజేయునది ఏమనగా **కల్వకుర్తి నగరపంచాయతి** కౌన్సిల్ తీర్మాణము నెం : 58, తేది: 10-10-2014 లో ఆంధ్రప్రదేశ్ మున్సిపాలిటీల చట్టము 1965 లోని పరిచ్ఛేదనము 85లోని ఉపపరిచ్ఛేదనము (2) ననుసరించి నివాసము మరియు నివాసేతర భవనములపై నిర్ధేశించబడిన గరిష్ట పరిమితులు మేరకు మరియు అదే చట్టంలోని పరిచ్ఛేదము 81 మరియు 85 ప్రకారము **కల్వకుర్తి నగరపంచాయతి** పరిధిలో గల భవనముల మీద సంవత్సరపు అద్దె విలువపై సంవత్సరపు ఆస్థి పన్ను రేటు మరియు ఖాళీ స్థలములపై మూలధనపు విలువ 01.04.2015 నుండి అమలుపరచి వసూలు చేయుటకు మరియు గ్రంధాలయపు సెస్స్ మొత్తము ఆస్థిపన్ను పై పూర్తి రూపాయికి 8 పైసలు చొప్పున విధించుటకు ఆమోదించుటకు మరియు పరిచ్ఛేదము 81 ఉపపరిచ్ఛేదము (2) ప్రకారముగా చర్య తీసుకొనుటకు ప్రతిపాదించనైనది. దాని ప్రకారము పన్ను రేట్ల శాతముపై ఎవరికైనా అభ్యంతరముల ఉన్న యెడల సరియగు కారణములు తెలుపుతూ ప్రకటన వెలువడిన తేది నుండి (30) దినములలో లిఖిత పూర్వకముగా దాఖలు చేయమని ప్రజల నుండి అభ్యంతరములు కోరుచూ రేట్ల శాతమును తేది: 15-10-2014న **ఈనాడు** జిల్లా ఎడిషన్, మహబూబ్‌నగర్ దినపత్రికలోను మరియు **కల్వకుర్తి నగరపంచాయతి** కార్యాలయ నోటీసు

బోర్డుపైన మరియు ఇతర పబ్లిక్ స్థలములలో ప్రకటనలు చేయబడినవి. సదరు (30) దినములలోపు ఎలాంటి అభ్యంతరములు రానందున కౌన్సిల్ తీర్మాణము నెం : 81, తేది: 30-11-2014 ద్వారా ఈ దిగువ షెడ్యూల్‌లో చూపిన ప్రకారముగా పన్ను రేట్లు ఖాయపర్చి నోటిఫికేషన్ జారీ చేసి తేది: 01-04-2015 నుండి అమలుపర్చి వసూలు చేయుటకు ఆమోదము పొందబడినది. కావున రేట్ల శాతము ప్రకారము తేది: 01.04.2015 నుండి **కల్వకుర్తి నగరపంచాయతి** పరిధిలోని నివాసము, నివాసేతర భవనములపై మరియు ఖాళీ స్థలములపై ఆస్థిపన్ను విధించబడునని తెలియజేయడమైనది.

## షెడ్యూల్

ఆస్థిపన్ను: ఆంధ్రప్రదేశ్ మున్సిపాలిటీల చట్టము 1965 సెక్షన్ 85 ప్రకారము **కల్వకుర్తి నగరపంచాయతి** పరిధిలోని భవనములు మరియు స్థలములపై తేది: 01.04.2015 నుండి క్రింద చూపబడిన విధముగా పన్ను రేటు విధించుటకు **కల్వకుర్తి నగరపంచాయతి** కౌన్సిల్ నిర్ణయించనైనది.

| ఆస్థిపన్ను స్వభావము | సంవత్సరపు అద్దె విలువలో ఆస్థిపన్ను విధించుటకు ప్రతిపాదించబడిన శాతము | |
|---|---|---|
| | నివాస భవనములు | నివాసేతర భవనములు |
| సాధారణ ప్రయోజనములకు పన్ను | 7 % | 8 % |
| నీటిపన్ను | 5 % | 7 % |
| డ్రైనేజి పన్ను | 3 % | 5 % |
| స్కావెంజింగు పన్ను | 2 % | 2 % |
| లైటింగు పన్ను | 3 % | 3 % |
| మొత్తం | 20 % | 25 % |

వ్యవసాయ పనులకు ఉపయోగించని మరియు భవనములకు చుట్టుప్రక్కల లేని భూముల మీద (ఖాళీ స్థలములు) వాటి మూలధనములో దిగువ తెలిపిన శాతము ఆస్థిపన్ను విధించుటకు ప్రతిపాదించనైనది.

| ఆస్థిపన్ను స్వభావము | మూలధనము విలువలో విధించబడు ఆస్థిపన్ను శాతము |
| --- | --- |
| సాధారణ ప్రయోజనములకు పన్ను | 0.10 % |
| నీటిపన్ను | 0.04 % |
| డ్రైనేజి పన్ను | 0.02 % |
| స్కావెంజింగు పన్ను | 0.02 % |
| లైటింగు పన్ను | 0.02 % |
| మొత్తం | 0.20 % |

పైన తెలిపిన ఆస్థిపన్నులు 01-04-2015 వ తేదినుంచి విధించుటకు ప్రతిపాదించనైనది.

(నోటు : ఒక రూపాయి ఆస్థిపన్నుకు 8 పైసలు గ్రంథాలయ సెస్సు విధించబడును)

కలెక్టర్
**మహబూబ్‌నగర్ జిల్లా**